# స్పెషాలిటీ వార్డు

పంచ సూక్తులు
గురించి తెలుసా???
అందం... ధైర్యం..
ధనం..విద్య...బలం
ఈ అయిదింటిలో
ఏ ఒక్కటి బలంగా
ఉన్నవారు ప్రత్యేకత
కలిగినవారే...





**జీవితం మహావృక్షం అయితే**
**జీవనం లత**
**పచ్చగా కొత్త ఆశల చివుళ్లతో ఆశయా**
**ల మొగ్గలతో అనుభూతుల సుమాల**
**పరంపరతో**
**ఒక మలుపులో జీవితం వసంత ఋ**
**తువు**

ఆ కంపార్టుమెంట్‌లో అంతా పేకాట ఆడుతున్నారు. సర్దుకుని కూర్చుంటే చాలామందికి చోటు వుంటుంది. అంతా మగవాళ్లే.

కాక ఆడవాళ్లూ రైల్లో పేకాడుతారా?

ఆడరు. ఆడేవాళ్లెంక నోళ్ళెల్లబెట్టి చూస్తూ నిలుచుంటారు.

కాస్త ఆ పేకాట మానేస్తే నిల్చున్నవాళ్ళు కూర్చుంటారుగా'' అంది వసంత.

అంతా తలెత్తి చూశారు.

రఃవిడ అప్ అండ్ డౌన్ చేస్తున్న వ్యక్తి అన్నాడు ప్రకాశ్.

అంతా సర్దుకున్నారు. ఆడవారు ఓ ప్రక్క నమ్రతగా కూర్చున్నారు. ట్రైన్ వెళ్తుంది ఒక్కొక్కరు నెమ్మదిగా వసంతను గమనిస్తున్నారు. అందరిలా ఉద్యోగం చేస్తున్న వ్యక్తి. అతి సామాన్యంగా అణకువగా మెలుగుతున్న వ్యక్తి.

నేత చీర ధరించి చెవులకు దుద్దులు చేతులకు మట్టి గాజులు, కొత్తవలసలో రైలు ఎక్కి విజయనగరంలో దిగుతుంది.

సాయంకాలం అందరిలా విజయనగరంలో రైలు ఎక్కి ఆమె స్టేషన్ కొత్తవలస రాగానే దిగుతుంది.

## గట్టా వెంకటేశ్వర్లు

అంతే

అంతకు మినహా ఆమె గురించి ఎవరికీ తెలియదు.

ఠః రోజు

శాసించినట్లు అనగానే అంతా వెంటనే సర్దుకున్నారు. ఆ సమయంలో.. ఛీ.. ఏమిటీపని.. అని కొందరు బాధపడక తప్పలేదు.

** ** **

ఆరోజు

పెద్ద చెరువు గట్టునే నడుస్తున్నాడు రమణ. ఎదురుగ్గా కొద్ది దూరంలో ఆమె

బలమైన ఎదురుదెబ్బ అబ్బా అన్నాడు. ఆగి వెనక్కి తిరిగింది.

బొటనవేలు పగిలి రక్తం వస్తోంది.

ఆమె కళ్లల్లో జారి ఆమె దృక్కులు రోడ్డు ప్రక్కకు తిరిగాయి.

అతను అటు చూశాడు. తులసి చెట్టు వెళ్లి ఆకుకోసి పసరు వేలిపై పిండి కర్చీఫుతో చుట్టాడు.

ఆమె నెమ్మదిగా నడుస్తోంది. కొస్త దూరంగా దూరంగా... చెరువుగట్టు దిగి కనుమరుగైంది.

ఆఫీసులో

''ఏమైందయ్యా వేలు'' అడిగారు దివాన్‌గారు.

''ఎదురుదెబ్బ'' అన్నాడు.

''ఏమేశావ్'' దివాన్‌గారు.

''తులసి పసరు'' అన్నాడు.

''వెరీగుడ్ సరైన చికిత్స'' అన్నారాయన.

పోస్టింగ్ చేయవలసిన డివిడెండ్లు.. బ్యాంక్‌కు ఎల్ క్రాయా.. క్రెడిట్లూ.. రొటీన్ వర్క్ చేయ బుద్ధి కాలేదు.

ఆఖరికి క్యారేజి తీసి భోజనాన్ని చూసినా.. అంతే

మనసంతా వెలితిగా.. శరీరం బరువుగా.. మగతగా రోజంతా

ఓ రోజు.

ట్రైన్ లేటుగా చేరింది. ఆఫీసు లేటు గురించి మామూలే. ఆ బాధ్యత రైలు బండిది అని తప్పుకోవడం అలవాటు. అప్పటికే మేఘాలతో ఉన్న వాతావరణం గాలి మొదలైంది. మరి కొద్ది క్షణాల్లో వర్షం. చెరువుగట్టుకు చేరాడు. కొద్ది దూరం పరుగెత్తాడు.

వర్షం పెద్దగా కురుస్తోంది.

పరుగెత్తుతూ ఆగిపోయాడు.

అతని ముందు ఆమె.

గొడుగు అతని తలపై వేసింది.

''మీరు తడుస్తున్నారు'' అన్నాడు.

''ఫరవాలేదు. టవలు తడవకుండా వుంటే చాలు'' అంది.

ప్రక్క ప్రక్కనే నడుస్తున్నారు.

చెరువుగట్టు దిగేక, టీ దుకాణం ముందుకు నడిచారు. అతను దుకాణంలోకి వెళ్లాడు. ఆమె అలాగే నడుస్తూ ముందుకు వెళ్లింది. రెండు గంటల తర్వాత ఆఫీసుకు చేరాడు. వర్క్ ఏమీ చేయక ఆరోజు వృథా అయ్యింది.

చెరువుగట్టున ఆచంట పార్కులో వసంత.. ఆమె పక్క రమణమూర్తి.

వసంతగారూ.. పరిచయాలు దైవ సంకల్పాలు.. రమణ.

''సృష్టి మొత్తం దైవస్వరూపమైనప్పుడు పరిచయాలు ఎందుకు కావు'' వసంత.


''మనుషుల్లోనూ.. కొందరిలో ప్రత్యేకత. వారినే కారణజన్ములంటారుకాబోలు రమణ.


''నా గురించా'' వసంత.

''ఇంకెవరి గురించి చెప్తాగాను'' రమణ.

''అందంగా ఉన్నానంటారు'' వసంత.

''పంచ సూత్రాలు గురించి తెలుసా.. అందం.. ధైర్యం... ధనం.. విద్య.. బలం ఠః ఐదింటిలో ఏ





మతి మరుపు భర్త

ఇందాక నేను షేవింగు చేసుకోడానికి నీవు తెచ్చిచ్చిన నీళ్ళు జిడ్డుగా వున్నాయి — ఏమిటి అని అడిగాడో మతిమరుపు భర్త తన భార్యని.

ఇందాక నేనిచ్చింది మీ షేవింగ్ కోసం నీళ్ళు కాదండి 'కాఫీ' అని ప్రశాంతంగా చెప్పింది భార్య.

కె.వెంకటరెడ్డి, తొగర్‌పల్లి

ఒక్కటి అధికంగా ఉన్నా వారు ప్రత్యేకత కలిగినవారే!'' అన్నాడు ఆమె కళ్లల్లోకి చూస్తూ.

అంతా నా గురించేనా... మీ గురించి ఏమీ చెప్పవద్దా'' అంది.

''మీరు చూస్తూ వుంటే చాలు.. మీ విశాల నయనాలే నాకు స్ఫూర్తి'' అన్నాడు.

!''దయచేసి అండీ అనకండి..''అంది.

మీరు అనని మాటివ్వాలి? అన్నాడు.

''ఏమని?'' అంది ఆశ్చర్యంగా.

దయచేసి అని అన్నాడు.

నవ్వు..నవ్వు.

రోజూ అప్‌అండ్ డౌన్ చేసేవారికి

నిర్ణీత కాలానికి రైలువస్తే అదేవారికి పెద్ద పెన్నిధి. తమ బంధువు..లేక అకస్మాత్తుగా లభించే సంపదలా అనిపిస్తుంది.

వెళ్లే రైలు నిర్ణీత కాలానికి వచ్చి తన నిజాయితీ నిరూపించుకుంటుంది.

కాని

వచ్చేప్పుడు ఉసూరుమంటూ స్టేషన్లో ఎదురు చూస్తున్న పాసింజర్ల పాలిట పాత శత్రువులా కనిపిస్తుంది.

ఆరోజు

రాత్రి ఏడు ఎనిమిది తొమ్మిది దాటింది.

రైలు వచ్చే జాడలేదు. ఎక్కడో ఒరిస్సా బోర్డర్లో స్లీపింగ్ తెగిపోయిందని రైల్వే సమాచారం.

సైడ్ సర్వీసు బస్సుల్లేవు.

స్టేషనులోని జనం చాలావరకు వెళ్లిపోయారు.

కొద్ది దూరంలో బెంచిపై కూర్చున్న వసంత కళ్లల్లో భయం ఆమె వద్దకు నడిచాడు.

''టిఫిన్ చేద్దాం పద'' అన్నాడు.

లేచి అతన్ని అనుసరించింది.

అక్కడ ఒక్కటే భోజన హోటల్. దానిపై

లాడ్జి.

రమణ గదికొరకు రశీదు రాయించి తెచ్చాడు.

'గది దేనికి' అంది.

ఆ స్టేషను కంటే ఇదే నయం హాయిగా కూర్చుందాం'' అన్నాడు.

హోటల్ గదిలో అంతా కొత్తగా వుంది.

తలుపుమూసి వచ్చి కూర్చున్నాడు ప్రక్కనే. తల దూరంగా పెట్టుకుంది.

''ఐ లవ్ యు!'' అన్నాడు

నవ్వింది.

''నవ్వే సమాధానమా?''అన్నాడు..

'మరెలా' అంది సిగ్గుగా.

''చెప్పనా'' అన్నాడు.

''రమణగారూ''

''చెప్పు వసంతా?''

''మీకు పెళ్ళయిందా?''

''అదేం ప్రశ్న నాకు పెళ్ళవటమేంటి?''

''భగవంతుడా.. నాకు మంచే జరిగింది'.

''నీకు మంచే జరుగుతుంది. జరిగి తీరుతుంది వసంతా.. వసంతా ఓ విషయం తెల్సుకోవాలి''

''అడగండి''

''నీవు ఏ డిపార్టుమెంట్‌లో చేస్తున్నావ్?''


''నర్సు ట్రైనింగ్ అయింది. పోస్టింగ్ రావాలి''

''నర్సు..నర్సు.. మీ నర్సులు కాల్ గర్ల్స్‌గా వస్తారు కదూ.. అదిరిపడింది... కాల్ గర్ల్స్...కాల్ గర్ల్స్.. పవిత్రమైన నర్స్‌కూ.. పడుపు వృత్తికీ సంబంధం కలుపుతోందా సభ్య సమాజం.

ఎంత దయనీయం.. అదీ తన స్నేహితుడి నోటెంట. ఆమె కళ్లల్లో తేమ. నీలి తేమ క్రమంగా ఎర్రబడింది. నిటారుగా కూర్చుంది.

''వసంతా''

''ఆపు.. వసంతగారూ అను''




ఆతరువాతే

'మీరు ఆ మాలినిని పెళ్ళి చేసుకుంటే నేను ఏనుయ్యో, గొయ్యో చూసుకుంటాను' అంది భార్య

'అయితే నుయ్యి చూసుకున్నాక నేను చేసుకుంటానే' చెప్పాడు భర్త.

పి.రాము, గుంటూరు



''అంటే''

''ఐ వాంట్ టు లీవ్''

ట్రైనింగ్ తర్వాత విజయనగరం వెళ్లలేదు. రమణమూర్తి జాడతెలీదు. అతనుప్రయత్నించి వసంతను చేరలేదు.

పదేళ్ల తర్వాత ఆరోజు

రాత్రి షిఫ్టులో స్పెషాలిటీ వార్డులో ఆపరేషన్లు చేరిన పేషెంట్లకు కంపోజ్ ఇచ్చి కొత్త పేషెంట్లని చూస్తోంది.

ఓ ప్రక్క మంచం మధ్య కూర్చున్న వ్యక్తిపై దృష్టి నిలిపింది.

అతని అడ్మిషన్ తీసి చూసింది.

బాపట్ల రమణమూర్తి... ఎడం కన్నుకు రంధ్రం పడింది. స్తంభం చాటున కీనీడన కూర్చున్న అతని వద్దకు వచ్చింది.

''ఈరోజే జాయిన్ అయ్యారా'' అంది తెలిసినా తెలియనట్లు. ఔను సిస్టర్! అన్నాడు బాధగా.

అతని ఎడం కంటికి కట్టు కట్టబడివుంది.

''సిస్టర్ ఒక సహాయం చెయ్యగలరా'' అన్నాడు.

''చెప్పండి'' అంది.

''డాక్టర్ రవికుమార్ సెలవు పెట్టారటగా'' అన్నాడు.

''ఔను'' అంది.

అతను ఆపరేషన్ చేస్తే సక్సెస్ అవుతుందట.

అందుకే ఇక్కడ జాయిన్ అయ్యాను. కానీ నాకు రేపే ఆపరేషన్.. ఎవరో సప్తర్షి చేస్తారట! అన్నాడు.

''అయితే'' అంది.

''ఎలాగైనా తప్పించగలరా అన్నాడు.

''మీ నమ్మకం ఆపరేషన్ ఎవరు చేసినా ఒకటే గిట్టని వాళ్ల పుకార్లు అలా వుంటాయి'' అంది.

దయచేసి ఈ సహాయం చేయండి అన్నాడు.

అదే విగ్రహం.. అదేమాట.

'అలాగే'అంది.

ఆ మర్నాడు.

డాక్టర్ రవికుమార్ సెలవు కేన్సిల్ చేసుకున్నారట. ఆయన ఈ రోజు ఆపరేషన్లకు అటెండ్ అవుతున్నారు అన్నారు డ్యూటీ నర్సులు.

రమణమూర్తి ఆనందానికి అవధుల్లేవు. మనసులోనే దేవుడికి నమస్కారాలు సమర్పించాడు. ఆ దేవుడే నర్సు రూపంలో వచ్చినట్లు భావించాడు.

ఆపరేషన్ థియేటర్ వద్ద ముందుగా రమణమూర్తి పేరు వచ్చింది.

ఆపరేషన్ జరిగింది.

ఆరోజు.

వెడల్పాటి గగుల్స్.. తెల్లని డ్రస్‌లో మల్లెపువ్వులా వచ్చింది నర్సు.

అతను తడబాటు పడుతూ ఇదంతా మీ దయ నేను కోరుకున్న డాక్టర్ నాకు ఆపరేషన్ చేయడం ఆపరేషన్ సక్సెస్ అవటం అంటుండగా.

అదంతా మీ నమ్మకం.. అనేసి వెళ్లింది నర్సు.

ఆ రోజు రమణమూర్తి డిశ్చార్జి.

హాస్పిటల్‌కు దగ్గర్లో వున్న డాక్టర్ ఇంటికి వెళ్లాడు.

కాలింగ్ బెల్ మోగగానే తలుపు తెరిచింది.

ఎదురుగ్గా నేత చీర.. మెళ్లో పుస్తెలు.. చేతులకు మట్టిగాజు.. సామాన్యమైన.. మాన్యని... ఎవరు ఎక్కడో...

''రమణా..''

''వసంత..వసంతగారూ''

ఇంతలో లోపల్నించి డాక్టర్ రవికుమార్ వచ్చారు.

నా మిసెస్ వసంత.. హెడ్ నర్స్... నీ విషయం చెప్పింది.. అందుకే సెలవు కేన్సిల్ చేసుకున్నాను అన్నాడు.

రమణ కాళ్ళ కింద భూమి తిరిగినట్లు... తిరుగుతున్నట్లు ఆ ఇద్దర్నీ చూస్తూ నిల్చుండిపోయాడు.